రామభక్త కృష్ణభక్త సంవాదము

శ్రీతల్పాద్రి రంగేశ్వర కరుణా కటాక్షానవద్య

కవిత్వ విద్యాపాండిత్య విశ్వాసిస

కోదండరామదాస ప్రణీతం

రామభక్త కృష్ణభక్త సంవాదము

ఈ పుస్తకము ౧౮౭౮ సం॥ లో [illegible]
అచ్చుగూర్పించిన ప్రతులేగాని యీవల సదరు
గ్రంథము అచ్చుగూర్పనందున కంవనూరు యజ్ఞ
శర్మచే పరిష్కరింపంబడి, కల్లూరు తాలూకా
కొటూరు గ్రామ నివాసియు శ్రీ మాస్త్రేశ్వరాభిషేక
పూజాపారీణుండగు రెడ్డివరపు వంశపయః
పారావార రాకా సుధాకరుండగు
సుబ్బారెడ్డి ఆర్యపుత్రియు, శ్రీరామధ్యాన
తత్పరుండగు చెంచిరెడ్డి కోటారెడ్డి ఆర్యపత్నియు
పతివ్రతా తిలకయునగు

సీతమాంబచే

సకలజన సులభ లభ్యోపాయమునకై
శ్రీ భవానీ ముద్రాక్షర శాలయందు
అచ్చుగూర్పించి ప్రచురింపంబడినది.

నెల్లూరు.

1910

శ్రీ రా మ జ య ము.

రామ కృష్ణభక్తుల సంవాదము.

శ్లో॥ స్తేయంహాకేహ్నోరతిఃయన్నవనీతచౌర్యం।
జారత్వమస్యగురుతల్ప కృతాపరాధం।
హత్యాందశాననహతీర్మధుపానదోషం
యత్పూతనాస్తనపయ స్సపునాతుకృష్ణః॥

శుద్ధకాంభోదిరాగం. ఆదితాళము.

యేమోయివోకృష్ణభక్తుడా।
యేమిపన్నీ దేవుఁకి।
నీమముగా నా రాముని గొల్చితే।
నిత్యపదంబొడ గూర్చుగదా।

H7A

అవునోయీవో రామభక్తుడా।
అతిగర్వము పడ బోకుసుమీ।
వివరించియు నా కృష్ణునినమ్మితే।
యిహపరసౌఖ్యము లిచ్చుగదా॥

శ్రీభాసురమగు రాచకులములో।
చెలగురాజు నా రాముఁడు।
చెల్లినశూద్రులలో హీనతయగు।
గొల్లవాడు నీ కృష్ణుడు॥ ౧॥

బ్రాహ్మణపూజలొనర్చినవసుదే।
వసుతుడుగద నాకృష్ణుడు।
బ్రాహ్మణహత్యను జేసినదశరథు।
పట్టిగదా నీ రాముఁడూ॥ ౨॥

చక్రవర్తియా దశరధ రాజుకు।
జనియించెను నా రాముడు।
ఒకపల్లెబోయుడు నందునకీ।
టక్కరికొడు కీ కృష్ణుడూ॥ ౩॥

శంఖచక్రపీతాంబరాదులతో।
జన్మించెను నా కృష్ణుడూ।
జడునివలెను క్యావు-క్యావని యేడ్చుచు।
జనియించెను నీ రాముడూ॥ ౪॥

ఘనజ్ఞానుండగు జనకమహారా।
జానియల్లుడు నా రాముడు।
జనులలో సామాన్యపు రాజగుభీ।
ష్మనియల్లుడు కృష్ణుడూ॥ ౫॥

హాలమున హస్తిపురం బడనెత్తిన।
బలునికితమ్ముడు కృష్ణుడు।
సొలసి రావణుచే మూర్ఛిల్లిన ల।
క్ష్మణునియన్న నీ రాముడూ॥ ౬॥

పరమభక్తుడగు లక్ష్మణునకసో।
దరుడుగదా నా రాముడు।
తరుడుగ కల్లును త్రాగుబలుని సో।
దరుడుగదా నీ కృష్ణుడూ॥ ౭॥

అనఘాయము సత్యము దప్పని వసుదే।
వుని పుత్రుడు నా కృష్ణుడు।
ఆడిన మాటవిని సత్యము దప్పని।
యాతఁ కొడుకు నీ రాముడూ॥ ౮॥

విశ్వామిత్రుండగు ఋషివద్దను।
విద్యనేర్చె నా రాముడు।
వెతలుబడె బిసబాలుఁడొద్దన।
వెదకి చదివె నీ కృష్ణుడూ॥ ౯॥

కొండను గోటితొ నెత్తియు గొల్లల।
గోవులఁబ్రోచెను కృష్ణుడూ।
కొండగుహాలలో జేరివసితై।
గుండుతుండై నీ రాముడూ॥ ౧౦॥

మెండగు కొండను కోతిచేత నె।
త్తించెనుభళి నా రాముడు।
కొండగుహాలలోనలసి జేసుకొని।
గొడ్లను మేపెను కృష్ణుడు॥ ౧౧॥

వకరిసహాయము కోరక దుష్టుఁ।
చకచకఁజేసెను కృష్ణుఁడూ।
వాయువనారదులగన్న్యసలహా।
ల్యల్లగల్చె నీ రాముడూ॥ ౧౨॥

స్థిరముగ కౌసల్యాదితల్లులన।
పరముననుంచెను రాముడు।
పదితవతల్లుల నెకటడనుంచెనా।
పరిపగజెల్పుము కృష్ణుఁడూ॥ ౧౩

వేణునాదమున జ్ఞానాజ్ఞానుల।
విశులజేసెను కృష్ణుఁడూ।
యేడుపుబగానియు నడవిలో పత్నుల।
నిలధరిమపెట్టెను రాముడు॥ ౧౪॥

జలధికలలు గగనముపైపడినా।
జంకడుగద నా రాముడు।
అలకణులు నాని వకనాటి యుద్ధములో।
ఆనందముదిప్పెను కృష్ణుడూ। ౧౫॥

తనగురుపుత్రుడు యెవుడో వస్తే।
దనరగ దెచ్చెను కృష్ణుడూ।
తనసతికై బహుజటాయుమృతినీ।
తా చూస్తుండెను రాముడు॥ ౧౬॥

మునిశ్రేష్ఠులతో నారచీరెలును।
మురయుచు గట్టెను రాముడు।
వనితలు గట్టిన మైలచీరెలు।
వగ చెడి గొనె నీ కృష్ణుడు॥ ౧౭॥

తరుచుగ గోపస్త్రీలనడుమనూ।
థళథళ మెరసె యుకృష్ణుడూ।
వెరపుమాలి కోతులమధ్యను వెల
వెలనివసించెను రాముడు॥ ౧౮॥

మూలబలము తునువిశ్వరూపమును।
మొగి గనుపించెను రాముడు।
మసలగు భీష్ముని దెబ్బలకోర్వక।
పుడమిబడి రీకెనే కృష్ణుడు॥ ౧౯॥

కోట్లగు సంసప్తకులనుసరుచే ।
కొట్టించెను నాకృష్ణుడు।
కోతులభల్లూకాదుల చేర్చుక।
కొట్టెను దనుజల రాముడు॥ ౧౦॥

ధగ ధగ మెరసెడు రత్నకిరీటము।
ధరియించెను నారాముడు।
తాకనిశ్రురుగులదినియెదు నెవళ్ల।
తోకలగట్టెను కృష్ణుడు॥ ౧౧॥

తల్లికిమజ్జగములుతననోటను।
తగజూపించెనుకృష్ణుడు।
తల్లికి సన్యాసితనువుజూపియు।
తల్లడబెట్టెను రాముడు॥ ౧౨॥

పరమభామలనెడమాతృభావమున।
ప్రసిద్ధికెక్కెను రాముడు।
వరసవాయిలేకనే జారత్వము।
వల్లగెలుబడెకృష్ణుడు॥ ౧౩॥

యింద్రుపుత్రుని చారదీసిబల్ ।
విరసిగనే లెప కృష్ణుడు।
యింద్రుపుత్రుచాటుగ దాగం
పేశిడంచెనీ రాముడు॥ ౨౩॥

సూర్యనిపుత్రుని రక్షించి యుద్ధా।
సురకీర్తిగనిగనె రాముడు!
సూర్యపుత్రుని దుర్బల వేళను।
సొంజంపించెను కృష్ణుడు॥ ౨౪॥

విరివిగ విప్రస్త్రీలవల్ల మేల్ ।
విందుభుజించెను కృష్ణుడు।
పరువులేని చెంచితశబరెంగిలి।
పండ్లు మెక్కెనీ రాముడు॥ ౨౫॥

నమ్మినసుగ్రీవ విభీషణులన్ ।
రాజుల జేసెను రాముడు।
నమ్మిన భీమాదులనతిహీనత।
నవుకలజేశెను కృష్ణుడు॥ ౨౬॥

బ్రహ్మసిగ్గుబడ-గొల్లలగోవుల।
బల్మినెఱుం జేసెనుకృష్ణుడు।
ప్రార్థనయింద్రుని జేసియుకపులను।
బ్రతికింపించెను రాముడు॥ ౨౮

శూలితో సమమగు యత్రిభరద్వా।
జులపూజలగొనె రాముడు।
బ్రాలెడుగొల్లమునలిచీవాట్లను।
వగిగాబడెశ్రీకృష్ణుడు॥ ౨౯

గొప్పగురాజులగల్చిరుక్మిణిన్।
మెప్పుగదెచ్చెను కృష్ణుడు।
తుప్పువిల్లుదును మాడిజానకిని।
దోడ్కొనివచ్చెను రాముడు॥ ౩౦

పొలుపుగమణిగణ విస్ఫురితంబగు।
పుష్పకమెక్కెను రాముడు।
వెలమలగృహముల జొరబడివుల్లగ।
వెసవెకొనెనుశ్రీకృష్ణుడు॥ ౩౧

సత్యభామకై-కల్పవృక్షమును।
క్షణమున దెచ్చెనుకృష్ణుడు।
జనకజ వేడితె లేడిని తేలే।
కనుబోయెను నీరాముడు॥ ౩౨

సూర్యునిబడవేయగనంబెత్తెను।
సురలుతల్లడిలరాముడు।
సూర్యునిపోరమ్మనలేకను నీ।
చునిగారడిజేసె కృష్ణుడు॥ ౩౩

బలువిడిసడవినికాచిఁబొప్పిన।
అలయాక్రమింగను కృష్ణుడు।
భార్యనుకార్చిచ్చులోబడమని।
బంపెగదా నీరాముడు॥ ౩౪

వడిగల ఖరదూషణబాణంబులు।
సమమునెద్రుంచెనురాముడు।
సడలిన భీష్ముని శరములనోర్చియు।
విడిముడిపడె నీకృష్ణుడు॥ ౩౫

బగవతి చెందఁ మిచ్చిన కబ్బను।
శరిగా జేసెను కృష్ణుడు।
మంచిపండ్లు మిచ్చిన శబరిగ్నిలో।
బడచూస్తుండెను రాముడు॥ ౩౬

చిరిచకతిమ్మని మాటనువిని భీ।
షణుని నిల్పెనా రాముడు।
చెరపించెను గద అన్నశిష్యుని।
మరుగున సౌజ్ఞచె కృష్ణుడు॥ ౩౭

క్షణములను శిశుపాలుని శిరమును।
ఖండించెను నాకృష్ణుడు।
సప్తరాత్రులను ఘోరకాడిగద।
చంపె రావణుని రాముడు॥ ౩౮

అమరులగెల్చిన రావణుతో యు।
ద్ధము జేసెను నా రాముడు।
అల్పభక్తులగు వెల్లులతోడను।
సల్పెను యుద్ధము కృష్ణుడు॥ ౩౯

పిడికెడు మాటుకులు నొసగుదాపసి।
ఈ బేరసి జేసెను కృష్ణుడు।
అడియాశములిచ్చెనసుగ్రీవున।
తొడగొట్టించెను రాముడు॥ ౪౦

మగలాడ్డికిబలంపెను లంకలోపర।
మగువలనెల్లను రాముడు।
మగలేద్వగ వనముకుగోపికలను।
మొగిరింపించెను కృష్ణుడు॥ ౪౧

జలధిలా జొరబడి వరుణోద్ధకుబల్।
జబరుగబోయెను కృష్ణుడు।
జలధిని శరణని మూడుదివసములు।
సరివస్తులబడె రాముడు॥ ౪౨

కదశిబాణమున జలధిని గడగడ।
గడవణకించెను రాముడు।
అదనుడైనబోయవానిశరమున।
నదరుడుబడెనే కృష్ణుడు॥ ౪౩

జీవగల్గు కొత్తవిల్లు మధురలో।
చెడవించెను నాకృష్ణుడు।
శివుఁ పురాతనపు విల్లు ద్రుం।
చియు ప్రజ్ఞనె శ్రీరాముడు॥ ౪౪

వేశ్యలు నాట్యములాడగ పాడగ।
విసిబహుమతులిడె రాముడు।
వేశ్యలువలె గజ్జలుగట్టుక స్త్రీలే।
వెంబడినాడెను కృష్ణుడు॥ ౪౫

శివునితో యుద్ధము జేసి గెల్చెను।
అపురాణున నాకృష్ణుడు।
శివునికి వోడిన రావణుచె సూ।
భ్రల్లెనుగద శ్రీరాముడు॥ ౪౬

పాదధూళిచె కఠినపురాతిని।
పణతిగజేసెను రాముడు।
భ్రమతజెంది కామకులైపరంతుల।
పదములకైబడె కృష్ణుడు॥ ౪౭

వాద్దులకెంటిని హాశ్చర్యముగా।
మనుజులకేసెను కృష్ణుడు।
ముద్దులగులేడు సప్తతాళములు।
మొద్దులకేసెను రాముడు॥ ౪౮

కలనైనను దబ్బరలాడని మేల్।
ఘనుడుగ నా రాముడు।
సిలువెల్లనబల్ ఝూటాకోరని।
సందేలబడె నీకృష్ణుడు॥ ౪౯

చీనాంబరములు దివ్యచందనము।
చెలగిధరించెను కృష్ణుడు।
జింకచర్మమును పేడబూకిదెయు।
కొంకదాల్చెను రాముడు॥ ౫౦

మునిరుషివరులతో మెలగుచుతో బల్।
పూజలనొందెను రాముడు।
వనితలచే చీపురుచాటలచే
బ్బులుదినెగద నీకృష్ణుడు॥ ౫౧

వనితరుక్మిణీ వరియించినతా।
వ ప్పనుగదనాకృష్ణుడు।
వనితశీతనూ జోగివెంబడీ।
జనిచేకొనెనీ రాముడు॥ ౫౨

పగతునితమ్ముడు శరణంటే స।
న్మానించెనునా రాముడు।
పరమభక్తుడగు భీష్మునికొఱకుఁగ।
పడవేయించెను కృష్ణుడు। ౫౩

సరికౌస్తుభమణి పీతాంబరముల।
చలగివటించెను కృష్ణుడు।
చట్లపూసలతో నారగుడ్డలతో।
సంచరించె నీరాముడు॥ ౫౪

నేతోత్సవముగ పట్టపగలు మేల్।
వెనరుగబుట్టెను రాముడు।
నిశిరాత్రిని చోరునివలె కయిదులో।
వారిబుట్టెను నీ కృష్ణుడు॥ ౫౫

రజకునిగర్వపు మాటలవానిశి।
రముద్రుంచెను నాకృష్ణుడు।
రజకునిమాటలకై యడవికిభా।
ర్యనుబంపెను నీ రాముడు॥ ౫౬

విశ్వామిత్రునియజ్ఞ మేలి మే।
ల్వినుతులొందె నా రాముడు।
విశ్వాసములేకను దొంగిలివరి।
విగతిట్లను బడెకృష్ణుడు॥ ౫౭

బాణముపట్టక నే బలరధులు।
బరిమార్పించెనుకృష్ణుడు।
పటుతర అక్షయబాణములుండియు।
బహుమూర్ఛలబడె రాముడు॥ ౫౮

ధరణిశ్రీవైష్ణవ వూర్ధ్వపుండ్రములు।
ధరియించెను నా రాముడు।
హారలుచు అడంగులవలె కస్తురి।
బొట్టుబెట్టెనికృష్ణుడు॥ ౫౯

రాజులుమేల్ భళిభళి యన నర్జుని।
రథమునెక్కెను నా కృష్ణుడు।
తేజముతగ్గగ యుద్ధ వేళకో।
తినె నెక్కెను నీ రాముడు॥ ౬౦

పరస్త్రీలను తాకక శీతమ్మకు।
మురిపెము బెట్టెను రాముడు।
పరభామలతో పోయి భార్యలను।
మరిదుఃఖములిడె కృష్ణుడు॥ ౬౧

సతులననేకులనరకుడు బెట్టిన।
చెరవిడిపించెను కృష్ణుడు।
సాధ్వీశీతనూ రావణుడింట్లో।
చెర పెట్టించెను రాముడు॥ ౬౨

అర్జునిద్రుంచిన వీరునిగర్వము।
నణచెనిముషమున రాముడు।
అర్జునికు రథపువాడైయాతని।
యాజ్ఞలోనుండెను కృష్ణుడు॥ ౬౩

జననీజనకులచెరలుమాన్పిబల్ ।
సౌఖ్యముబెట్టెను కృష్ణుడు।
జననివిధవగా తండ్రిమృతుడుగా।
వనమునకేగెను రాముడు॥ ౬౪

సత్యవ్రతుడగు యువరాజు విభీ।
షణుని నేలె నా రాముడు।
సత్యసంధుడగు దానకర్ణునిన్।
చంపించెను నీ కృష్ణుడు॥ ౬౫

శంకచక్రశార్ఙ్గ ఖడ్గగదమరి।
చెలగిధరించెను కృష్ణుడు।
చలమతులౌ రాజులవలె విల్లంబులు।
చేతబట్టెనురాముడు॥ ౬౬

తనవెంబడివచ్చిన వానరులం।
దర బ్రతికించెను రాముడు।
తాజేరినసైన్యంబునుకూడా।
దగ్ధమొనర్చెను కృష్ణుడు॥ ౬౭

బాపనివల్లను వుత్తరమేడ్చితే।
పాలించెను నా కృష్ణుడు।
భార్యవియోగంబునకు జడునివలె।
పడిపడి యేడ్చెను రాముడు॥ ౭౮

శాస్త్రపద్ధతిగ- జనకునిసమ్మతి।
సతి పెండ్లాడెను రాముడు।
క్రీస్తుమతమువలె స్త్రీసమ్మతి చే।
గిర పెండ్లాడెను కృష్ణుడు॥ ౭౯

త్యాజ్యము పెద్దల సొత్తః కోరక।
ద్వారక యేలెను కృష్ణుడు।
రాజ్యము పెద్దలు గణించ తానొక।
ప్రభువని వెలసెను రాముడు॥ ౮౦

అగర్భ-శ్రీమంతునియింట్లో।
అవతరించెనా రాముడు।
అన్నము లేకను పొరిగంటను పెరి।
గావుల మేపెను కృష్ణుడు॥ ౮౧

రాసక్రీడారమ్యతరోత్సవ।
రసముగ్రహించెను కృష్ణుడు।
గాశిలినడవుల రాలినఫలరస।
మూసించెను నీరాముడు॥ ౨౨

సన్నుతగుణగణుడై బాంధవ।
సౌఖ్యమొనర్చెను రాముడు।
అన్యోన్యతకలహంబునయాదవు।
లందరినణచెనుకృష్ణుడు॥ ౨౩

గగనముసరిచున యెదుటనెకంసుని।
ఖండించెను నాకృష్ణుడు।
మొగశిరిగాదని యంచకవాలిని।
పొంచికొట్టె నీరాముడు॥ ౨౪

సలలితపటుదోర్బలాల విభవంబున।
జలనిధిగట్టెను రాముడు।
కలకలబాఱుచు స్త్రీచేరోటను।
గట్టుబడెను నీకృష్ణుడు॥ ౨౫

వనజజుడెరుగని విశ్వరూపము।
జనకుఁ జూపినా కృష్ణుడు।
తనసతిబాసిన దీనాకృతిరవి।
తనుజుని జూపెను రాముడు॥ ౨౬

తనయిరువంకలవారు సంతసిలఁ।
తగ పెండ్లాడెను రాముడు।
తనమరిదియు చుట్టాలును యేడ్వగ।
తాపెండ్లాడెను కృష్ణుడు॥ ౨౭

ఘనగోవర్ధనమెత్తియింద్రుని।
గర్వంబణచెను కృష్ణుడు।
వనచరులను బ్రతికింపుడని యిం।
ద్రుని ప్రార్థించెను రాముడు॥ ౨౮

కోవిదులెన్నగ-రాజ్యవిభుత్వము।
గొప్పగ జేసెను రాముడు।
గుర్రపుపని గాకను మంగలపని।
కూడా జేసెను కృష్ణుడు॥ ౨౯

కొనలుచు ద్రౌపది కృష్ణా యన యా
తుయుచీరలనిడె కృష్ణుడు।
తన సతిలంకలో పడియుండ చెదరి।
తా తెలియుడు సీరాముడు॥ ౮౦

యెదురుగజని ఖరదూషణదనుజుల।
చిదుముగదునిమెను రాముడు।
వెనుకొనియావసుదరముగ దాచుచు
వెసగుహజొచ్చెను కృష్ణుడు॥ ౮౧

అష్టభార్యలకు అమితగోపికల।
రతిసౌఖ్యములిడె కృష్ణుడు।
అడవిని తనవక భార్యను నడిపిం।
చి కష్టములిడె రాముడు॥ ౮౨

హనుమంతునియల్లప్పటికిని తా।
రుని గానుంచెను రాముడు।
తనతదనంతరమవమానము స।
జనకొనరించెను కృష్ణుడు॥ ౮౩

పదపడిమోహితురాలైన గోపికల।
మదిగరగించెను కృష్ణుడు।
ముదమునవలచినసతిముక్కుఁజెవుల్।
మొగిగోయించెను రాముడు॥ ౭౪

వనమునఘనమగు ఋషులమునులవెం
బడిదిరిగెను నారాముడు।
వనమునపశువులగొల్లలవెంటను।
వెనుకొనిదిరిగెనుకృష్ణుడు॥ ౭౫

తననుదరుఁజాయ్యవచ్చినశకటుని।
క్షణమునద్రుంచెను కృష్ణుడు।
తనమోసముఁజాయ్యవచ్చిన లేడికి।
తామోసబడెను నీ రాముడు॥ ౭౬

తెలివిదప్పరావణుతో నలసట।
దీర్చుకరమ్మనె రాముడు।
దిట్టగుకర్ణుడు రణములోఁజిక్కఁతే।
కొట్టుకొట్టుమనెకృష్ణుడు॥ ౭౭

వచ్చిన అన్నల దెచ్చి తల్లికిని।
మెచ్చగజూపెను కృష్ణుడు।
వచ్చినతండ్రిని దెచ్చితల్లికిని।
దానివ్వడు నీ రాముడు॥ ౮౮

కనలుచు దాహాటముగ నింద్రజి।
త్తును జంపించెను రాముడు।
క్రమముదప్పి సైంధవునిఁ మోసము।
గా జంపించెనుకృష్ణుడు॥ ౮౯

అగరుడునిపై నెక్కెను ఘనముగ।
హరిదేవుడు నాకృష్ణుడు।
అధమునివలె కాల్నడకతొ కఠినపు।
అడవినినడిచెను రాముడు॥ ౯౦

నరులుసురులుమెత్తరానిశ్రీశం।
కరువిల్ దునిమెనురాముడు।
నరుడుజరాసంధునికియోడిబల్।
పరుగిడిడాగెను కృష్ణుడు॥ ౯౧

నాగవిభునివిషము గ్రక్కున నై త్రిసి।
నాట్యమాడెనా కృష్ణుడు।
నాగపాశములయూర్చలనొందియు।
నగుబాటొందెను రాముడు॥ ౯౨

భార్యనుముందుగ వైకుంఠమునకు।
బంపితాజనె రాముడు।
మాయకులునిచే నేల్బడిభార్యల।
బోయలపాల్ జేసె కృష్ణుండు॥ ౯౩

తండ్రిసర్పముచె కృష్ణకృష్ణయన।
దారక్షించెను కృష్ణుడు।
తండ్రిరామరామాయనిచస్తె।
తానొప్పెను నీరాముడు॥ ౯౪

అలవిభీషణుకు లంకయిత్తునని।
యటుయొసగెను నారాముడు।
అంబుబట్టనని ప్రతిజ్ఞజేసియు।
యావుడెబట్టె నీకృష్ణుడు॥ ౯౫

బ్రహ్మవేత్తమాటలువిని భార్యను।
పరిణయించె నాకృష్ణుడు।
మరిచాకలిమాటలచే భార్యను।
వనమునకనిపెను రాముడు॥ ౯౬

ఎరిగినతిరిగిన నమ్మినవారల।
పరముకుగొనిచనె రాముడు।
మరుదులనలువురమరిహేతువులయము।
పురికిబంపె నీకృష్ణుడు॥ ౯౭

బ్రహ్మను తనపాదములబడేట్టుగ।
ప్రబలెరుగద నా కృష్ణుడు।
భ్రష్టుని బ్రహ్మాస్త్రముచే నేల్ బడి।
పరితపించె నీ రాముడు॥ ౯౮

అలరెడుకేకయతాతబాధసం।
హరణింపించెను రాముడు।
చలముగమరిదిని తలగడ్డము రే
వుఙగ గొరిగె నీ కృష్ణుడు॥ ౯౯

శంకరవిధియింద్రులగల్పియు భువి।
సంచరించె నాకృష్ణుడు।
శంకించెను సంకరుడగువానరు।
చింతజేరె నీ రాముడు॥ ౧౦౦

సతిచనుబొడచిన కాకాసురుని।
సంరక్షించెను రాముడు।
చనుబాలివ్వను వచ్చినవనితను।
చంపెనుగద నీ కృష్ణుడు॥ ౧౦౧

చెదరిజనులకాల్చను వచ్చినకా।
ర్చిచ్చును మ్రింగెను కృష్ణుడు।
కదసిబండిపోటులవలె లంకను।
కాల్పించెను నీ రాముడు॥ ౧౦౨

హనుమంతంగదులకు లంకలొజయము।
మగుపరిచెను నా రాముడు।
అలకర్ణునిచే ధర్మజభీముల।
బలునొప్పించెను కృష్ణుడు॥ ౧౦౩

వరుణునివద్దికిబోయి తండ్రిని।
వనరుగ దెచ్చెను కృష్ణుడు।
వనరుచెడియు తండ్రిబోతె నేల్బడి।
వలవలయేడ్చెను రాముడు॥ ౧౦౪

బ్రతకనిభార్యను తమ్ముడుబడితే।
బ్రతుకజేసుకొనె రాముడు।
గతిచేసెను మేనల్లుడుచస్తే।
బ్రతికింపడుగద కృష్ణుడు॥ ౧౦౫

అన్నభార్యను తల్లిగనెంచిన।
ఆజ్ఞను చేకొనె కృష్ణుడు।
అన్నభార్యతాగనుగూడినదు!
నిగ్రహయునేలెను రాముడు॥ ౧౦౬

అకలంకముగను దశరథసుతుడై।
అటుపేరొందెను రాముడు।
వకనికిబుట్టి మరొకనికిబిడ్డని।
వరించెను శ్రీకృష్ణుడు॥ ౧౦౭

మేలగుచెల్లె సుభద్రగోరితె।
మేరకాదనె కృష్ణుడు।
బిడ్డఁయొంచక భూసుతసీతను।
పెండ్లాడెను సీరాముడు॥ ౧౦౮

విధిహరిహరులను బాలులజేసిన।
వెలసివిందుగోని రాముడు।
భిక్షువుబాపని తిరిపెప్రటుకులు।
భక్షించెను సీకృష్ణుడు॥ ౧౦౯

తల్లిమాటజవదప్పని సాధుకుడు।
తెగిసమరిది నాకృష్ణుడు।
తల్లినిపైబడి నరకబోవ్వశ।
త్రుఘ్నునిచాన్న సీరాముడు॥ ౧౧౦

యజ్ఞమేలివేల్ యజ్ఞముఁజేసెను।
ప్రతిజ్ఞగలుగు నారాముడు।
యజ్ఞముభంగము జేయుటగాకే।
యజ్ఞముజేయడు కృష్ణుడు॥ ౧౧౧

ఙ్ఞఫలదుఁడూ దానయ్యుండే।
యపరికి జేసును కృష్ణుఁడు।
యజ్ఞము నెపమున ద్రవ్యాకర్షణ।
యలముజేసె నీరాముఁడు॥ ౧౧౨

బ్రహ్మకు సమానుఁగదనరెవరు సుభరి।
ద్వాజువిందుగాని రాముఁడు।
వనరుగాని దాసీపుత్రునియుం।
టనుమెకెక్కెను నీ కృష్ణుఁడు॥ ౧౧౩

యింద్రాసనమున కూర్చునివచ్చిన।
వీరసఖుఁడు నా కృష్ణుఁడు।
యింద్రునిసుతుచే దెబ్బలుదినుదు।
ర్వినయుసఖుఁడు నీ రాముఁడు॥ ౧౧౪

ఘవరాజులచే మిఁకుఁలొందుమేల్।
ఘనతరాజు నా రాముఁడు।
కల్లుదాగిగమర్మార్గయాదవుల।
కధిపతిగద నీ కృష్ణుఁడు॥ ౧౧౫

భువి ఘుమఘుమ వాసన కస్తూరి।
బొట్టుపెట్టె నా కృష్ణుడు।
భువిభిక్షులకుజంగాలుబెట్టుడు।
ర్బ్యాడిదెబ్బాసెను రాముడు॥ ౧౧౬

మౌనియతుల పాలిటివాడనియని।
పాలించెను నా రాముడు।
పాండవపక్షుండని పేరొందియు।
బహుబాధలనిడె కృష్ణుడు॥ ౧౧౭

రాయభారముకు బోయికుతంత్రుల।
రభసముజేసెను కృష్ణుడు।
లంకకుజని దనుజులమాయలబడి।
శంకించెను నీ రాముడు॥ ౧౧౮

తననగలును యింద్రుడొసగుహారము।
హనుమాదులకిడె రాముడు।
తనపెండ్లికివచ్చిన కట్నములను।
తాకాజేసెను కృష్ణుడు॥ ౧౧౯

పటుతలంపుచె కుబ్జకు చేలుకా।
భాగ్యమొసంగెను కృష్ణుడు।
యిటువలెవకరింటి దెల్పుమువినియెద।
మేమిజేసెనో రాముడు॥ ౧౨౦

మానుకొనినెల్లారి రంగనినిరతము।
పూజించెను నా రాముడు।
తనువుయెత్తివక దేవుణ్ణైనా।
దలచలేదు నీకృష్ణుడు॥ ౧౨౧

యేకాంతపు భక్తులవలె పూజను।
యెవరికిదెల్పదు కృష్ణుడు।
లోకులమెప్పుకుగా జందాలుకు।
చేకొనిజేసెను రాముడు॥ ౧౨౨

మనమిద్దరకిక వాదమేలను।
మా రాముడు మీకృష్ణుడు।
దనరగ వకరేయని జెప్పెనుకో।
దండరామదాసుడు మేల్ఘనుడు॥ ౧౨౩

సదరు పిళ్ళారిశెట్టి కోదండరామదాసు
చెప్పినప్రకారము రాజీపర్తి
మంగళహారతి పాడిరి.

జంపె తాళం. నాటరాగము.

మంగళం శ్రీరామచంద్రాసిత్యశుభ మంగళం॥
శ్రీకృష్ణమన్నన సురేంద్రా మంగళం॥౧॥

కౌసల్యాదశరథసుపుత్రా। దేవకీ। కాంత
వసుదేవసుత ఘనతచారిత్రా మం॥ ౨॥

పంకజసదయో … రవానా। వుల్లాస। పాప
హర క్వా… పట్టణనివాసా॥మం॥ ౩॥

శ్రీతామనోజ్ఞసదృంగా। శ్రీరంగ। శ్రీరుక్మిణీ
నాధ శ్రితజనోత్తుంగా॥మంగళం॥ ౪॥

దశకంఠ కంఠవిచ్ఛేదా। సత్పాద। శిశుపాల
హారక భక్తవేష్టి వినోదా॥మంగళం॥ ౫॥

లలితవెల్లూరిపురిపాలా। కోదండరామదాస
విలోల। రాజితసుచేలా॥ ౬॥

శ్రీరామకృష్ణభక్తసంవాదం. సంపూర్ణము.

10629